క్లుప్తంగా

ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి జన్మదిన వేడుకలు



నిజామాబాద్‌నాగారం: నగరంలోని బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మంగళవారం ఆర్మూర్ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా యువజన విభాగం నాయకుడు అభిలాష్‌రెడ్డి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం, కేక్ కటింగ్ కార్యక్రమాలు నిర్వహించారు. పలువురు యువకులు రక్తదానం చేశారు. జిల్లా నాయకులు రమేష్, సురేష్, ప్రశాంత్, వినోద్, శ్రీకాంత్, డీకంపల్లి ప్రశాంత్, మధుకర్, రజనీకాంత్, మధు, గంగారెడ్డి, సాయిలు,కృష్ణ, వేణు తదితరులు పాల్గొన్నారు.

సీఎంను కలిసిన జెడ్పీ చైర్మన్



నిజామాబాద్‌నాగారం: హైదరాబాద్‌లో మంగళవారం సీఎం కేసీఆర్‌ను జిల్లా పరిషత్ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం తన మనుమడి వివాహ ఆహ్వాన పత్రికను సీఎంకు అందజేశారు. ఇందులో గాంధారి మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యం రావు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల ప్రారంభం



డిచ్‌పల్లి: మండలంలోని సుద్దపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల్లో మంగళవారం 'మన ఊరు–మన బడి' కార్యక్రమంలో భాగంగా పలు అభివృద్ధి పనులను సర్పంచ్ పానుగంటి రూపసతీష్‌రెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. రెండు పాఠశాలలకు మన ఊరు- మన బడి కార్యక్రమం కోసం రూ.20లక్షలు మంజూరైనట్లు తెలిపారు. పాఠశాల అభివృద్ధి పనుల్లో భాగంగా విద్యార్థుల సౌకర్యం కోసం మూత్రశాలలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఎంపీటీసీ ఎంబడి సంతోషం, ఉపసర్పంచ్ సుద్ద గంగారాం, ఎస్‌ఎంసీ చైర్మన్ లక్ష్మారెడ్డి, వీడీసీ సభ్యులు నరహరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న న్యాయవాదుల దీక్షలు

బోధన్: బోధన్ కేంద్రంగా ప్రత్యేక జిల్లా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ బార్ అసోయేషన్ ఆధ్వర్యంలో స్థానిక కోర్టు ఎదుట న్యాయవాదులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు హోలీ పండుగ వేళ కొనసాగాయి. మంగళవారం నాటికి దీక్షలు 79వ రోజుకు చేరాయి. దీక్షలో హైకోర్టు న్యాయవాది వీరభద్రరావు, న్యాయవాదులు గంగారెడ్డి, అడ్లూరి శ్రీనివాస్ నాయక్, సాయిలు, అజయ్, అర్జున్ రాండర్‌లు కూర్చున్నారు.

చికిత్స పొందుతూ ఒకరి మృతి

మోపాల్: మండలంలోని మంచిప్ప గ్రామంలో ఇటీవల ఆత్మహత్యకు యత్నించిన ఓ వివాహిత ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతిచెందింది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా.. మంచిప్పకు చెందిన లావణ్య, ప్రకాష్ దంపతులకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. లావణ్య(28) బీడీ కార్మికురాలు కాగా, ప్రకాష్ కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఇటీవల కాలంలో దంపతుల మధ్య తరచుగా గొడవలు జరుగుతున్నాయి. ఈక్రమంలో ఈనెల 4న లావణ్య పురుగులమందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడింది. వెంటనే కుటుంబీకులు హుటాహుటిన జిల్లా ఆస్పత్రికి తరలించారు. అనంతరం చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందింది. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నారు.

కుర్నాపల్లిలో బండరాళ్ల పోటీలు



ఎడపల్లి(బోధన్): కుర్నాపల్లిలో మంగళవారం బండరాళ్లు ఎత్తే పోటీలు నిర్వహించారు. ప్రతి ఏటా హోలీ పండుగ సందర్భంగా ఈ పోటీలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా మంగళవారం పోటీలు నిర్వహించారు. గ్రామానికి చెందిన వ్యక్తులు 80, 100 కిలోల బండరాళ్లు లేపి బలప్రదర్శన చేశారు. గ్రామస్తులు రవీందర్ గౌడ్, సాయిలు, సుమన్, యువకులు పాల్గొన్నారు.

ఆడపిల్ల పుడితే రూ.5వేలు కానుక

- సుద్దపల్లి సర్పంచ్ పానుగంటి రూప
- అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న వైనం



డిచ్‌పల్లి(నిజామాబాద్‌రూరల్): తమ గ్రామంలో ఎవరికైనా ఆడపిల్ల పుడితే తనవంతు ప్రోత్సాహకంగా రూ.5వేలు కానుక అందజేస్తానని మండలంలోని సుద్దపల్లి సర్పంచ్ పానుగంటి రూప సతీష్ రెడ్డి ఇటీవల ప్రకటించారు. ఆడపిల్లల పట్ల తల్లిదండ్రుల్లో వివక్ష పోవాలనే ఉద్దేశంతో తాను ఈ నిర్ణయం తీసుకున్నట్లు సర్పంచ్ తెలిపారు. సర్పంచ్ నిర్ణయంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

26 జనవరి 2023 నుంచి..

కేంద్ర ప్రభుత్వం, పీఎం నరేంద్ర మోదీ ఇచ్చిన 'బేటీ బచావో.. బేటీ పడావో' అనే పిలుపును స్ఫూర్తిగా తీసుకొని, తనవంతు సాయం అందిస్తున్నానని సర్పంచ్ పేర్కొన్నారు. ఇందులో భాగంగా తమ గ్రామంలో ఆడపిల్ల పుడితే రూ.5వేలు అందజేస్తానన్నారు. 26 జనవరి 2023 నుంచి ఏడాది పాటు గ్రామంలో ఏ ఇంట్లో ఆడపిల్ల జన్మించినా ఆ కుటుంబానికి రూ.5వేలు ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండ్ అందజేస్తామని తెలిపారు. తమ గ్రామంలో ఏటా సుమారు 20మంది ఆడపిల్లలు జన్మిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని మిగిలిన గ్రామాల్లో సర్పంచులు ఇలాగే ఆడపిల్లలను ప్రోత్సహించాలని ఆమె కోరుతున్నారు. అలాగే తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలని కోరుతున్నారు. ఇందుకోసం సర్పంచ్ దంపతులు రూప–సతీష్‌రెడ్డిలు తమ పిల్లలు యోగితారెడ్డి (9వ తరగతి), రక్షితరెడ్డి (6వ తరగతి)లను సుద్దపల్లిలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో చేర్పించి చదివిస్తున్నారు. ఈవిధంగా సర్పంచ్ గ్రామంలో అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు.

భారంగా భావించొద్దు..



కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోదీ పిలుపులో భాగంగా 'బేటీ బచావో.. బేటీ బచావో' స్ఫూర్తితో ఆడపిల్లలను ప్రోత్సహించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నాం. ఆడపిల్ల పుడితే ఆ తల్లిదండ్రులు భారంగా భావించొద్దు. సంబురాలు చేసుకోవాలి. నేడు పురుషులతో పాటు మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని గుర్తుంచుకోవాలి. 5ఫిబ్రవరి 2024 వరకు ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తాను.

–పానుగంటి రూప, సర్పంచ్, సుద్దపల్లి

అర్హులందరికీ డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇవ్వాలి



మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భూమయ్య

ఖలీల్‌వాడి: అర్హులందరికీ డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇవ్వాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు భూమయ్య తెలిపారు. నగరంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో మంగళవారం పార్టీ ఆధ్వర్యంలో హోలీ ఉత్సవాలు నిర్వహించారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు విఠల్ గౌడ్ అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా భూమయ్య మాట్లాడుతూ.. ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు. కేంద్రంలో ఉన్న మోదీ ప్రభుత్వం, రాష్ట్రంలో ఉన్న కేసీఆర్ ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారంలో కాలయాపన చేస్తున్నాయన్నారు. ఎన్నో సంవత్సరాలుగా నివాసముంటున్న అర్హులందరికీ ఇళ్ల స్థలాలు ఇస్తామని 58, 59 జీవోలు విడుదల చేసినప్పటికీ ఎక్కడ పట్టాలు ఇవ్వలేదన్నారు. ప్రజా ధనంతో నిర్మాణం చేసినటువంటి డబుల్ బెడ్‌రూం అర్హులకు ఇవ్వడం లేదన్నారు. దళితబంధు పేరుతో అనర్హులకు దళితబంధు పథకాన్ని ఇచ్చి అర్హులకు నష్టం చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యేల పైరవీల ద్వారా కాకుండా కలెక్టర్ ద్వారా నేరుగా అర్హులకే దళిత బంధు పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఐ జిల్లా కార్యదర్శి సుధాకర్, నాయకులు ఓమయ్య, రాజన్న, రాజిరెడ్డి పాల్గొన్నారు.

సంబురంగా హోలీ వేడుకలు



కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో హోలీ సంబురాల్లో అధికారులు



కలెక్టర్ కూతురు, సీపీ మనుమడు, మనుమరాలుతో సిబ్బంది

నిజామాబాద్‌అర్బన్/నిజామాబాద్ సిటీ/సిరికొండ/ధర్పల్లి/డిచ్‌పల్లి/మోపాల్/సుభాష్‌నగర్: నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల వ్యాప్తంగా అన్ని మండలకేంద్రాలు, గ్రామాల్లో మంగళవారం హోలీ పండుగను ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే ఆయా ప్రాంతాల్లో పండుగ సంబురాలు ప్రారంభమయ్యాయి. పలు గ్రామాల్లో సాయంత్రం పండుగను జరుపుకున్నారు. చిన్నా పెద్ద తేడా లేకుండా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. స్థానిక అధికారులు ప్రజాప్రతినిధులు సైతం హోలీ వేడుకల్లో పాల్గొని ఆనందోత్సవాల మధ్య పండుగను జరుపుకున్నారు. వీధులన్నీ రంగులమయంగా మారిపోయాయి. చిన్నారులు తమ స్నేహితులతో కలిసి రంగులు పూసుకుంటూ నృత్యాలు చేస్తూ పండుగను జరుపుకున్నారు. రోడ్లపై యువతీయువకులు రంగులు చల్లుకుంటూ కేరింతలతో కాలనీలు అదిరిపోయాయి. డీజే, నృత్యాలు అలరించాయి. తెలంగాణ యూనివర్సిటీలో విద్యార్థులు హోలీ పండుగను ఉత్సాహంగా జరుపుకున్నా రు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుని సంబురాలు చేసుకున్నారు.

కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో...

నిజామాబాద్‌లోని కలెక్టర్ క్యాంప్ కార్యాలయం రంగులమయం అయ్యింది. కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంత్‌కు అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్, సీపీ నాగరాజు, టీఎన్‌జీవో జిల్లా అధ్యక్షుడు అలుక కిషన్, ఉద్యోగులు రంగులు పూసి హోళీ శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్ సతీమణికి, వారి పిల్లలకు ఏఆర్‌ఎస్సై రంగులు పూసి, కుడుకల పేర్లు వే శారు. ఈ సందర్భంగా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్లకు టీఎన్‌జీవో అధ్యక్షుడు కుడుకల పేర్ల దండలు వేశారు.

రంగురంగుల పూలతో..

నగరంలోని గోశాల భవనంలో మార్వాడీలు కెమికల్స్ రంగుల జోలికి వెళ్లకుండా రంగురంగుల పువ్వులను నీటిలో వేసి ఆ నీటితో రంగుల పండుగను ఘనంగా జరుపుకున్నారు. మరికొందరు రంగుల స్థానంలో ఒకరిపై మరొకరు పూలు చల్లుతూ హోళీ పండుగ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. చిన్న పెద్ద తారతమ్యం లేకుండా అంత ఒకచోట చేరి పండుగ శుభాకాంక్షలు తెలుపుకుంటూ హోలీ పాటలపై నృత్యాలు చేస్తూ సంబరాలు జరుపుకున్నారు.



నగరంలోని బీజేపీ కార్యాలయంలో..





కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ సతీమణికి రంగు పూస్తున్న సిబ్బంది, కలెక్టర్‌కు రంగు పూస్తున్న సీపీ



సీపీ కార్యాలయం వద్ద హోలీ సంబురాలు



గోశాలలో పువ్వులతో హోలీ సంబురాలు చేసుకుంటున్న మార్వాడీలు



డిచ్‌పల్లి మండలంలో చిన్నారుల హోలీ సంబురాలు



మైలారంలో హోలీ వేడుకల్లో మహిళలు



నగరంలో..



పాంగ్రాలో యువతుల నృత్యాలు





నగరంలో హోలీ సంబురాల్లో యువకుల సెల్ఫీలు



నగరంలో హోలీ వేడుకల్లో యువతుల కేరింతలు



సాయినగర్‌లో యువకుల సెల్ఫీ



డిచ్‌పల్లి మండల కేంద్రంలో..



ధర్పల్లి మండల కేంద్రంలో..



లక్ష్మీప్రియనగర్ కాలనీలో..



నగరంలో యువకుల బైక్ ర్యాలీ



ఆర్యనగర్ బ్యాంక్ కాలనీ (ఈస్ట్)లో..



మోపాల్‌లో..

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	57,150	వెండి (కిలో)	68,400
22 క్యారెట్స్	52,678		

– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	12	25	క్యాప్సికం	30	50
బెండకాయ	40	60	గాజరుగడ్డ	12	25
జీరకాయ	40	60	పచ్చిమిర్చి	25	40
దొండకాయ	25	40	దోసకాయ	10	20
బీర్నిసుకాయ	35	50	ఆలుగడ్డ	15	30
కాకరకాయ	40	60	గోబిగడ్డ	10	20
వంకాయ	10	20	గోబిపువ్వు	15	30
పాలకూర	10	20	బీట్‌రూట్	20	40
మెంతికూర	20	40	గోరు చిక్కుడు	50	70
కొత్తిమీర	12	24	చిక్కుడుకాయ	40	60
పుదీనా	20	40			

– ఇందూరు

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	220
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	750

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏపియన్)

స్క్రీన్-1- బలగం,1.30,7.30
సార్- 4.30,10.20
స్క్రీన్-2- టు జ్యోతి మెయిన్ మహా-10.15, 1.20,4.25,7.30,10.35
స్క్రీన్-3- ఆర్గానిక్ మామ -హైబ్రిడ్ అల్లుడు - ,10.32,4.20,7.40,10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1- టు జ్యోతి మై-(హిందీ)-11.40 3.10,6.40,10.10
స్క్రీన్-2 - సార్ - 12.10
యాంటి-మేన్ అండ్ ది వాస్(ఇంగ్లీష్)3డీ -3.10
టు జ్యోతి మై-హిందీ-6.00,9.30
స్క్రీన్-3- సెల్ఫీ-హిందీ-1.05
పఠాన్-హిందీ-4.15 10.30
వినరో భాగ్యము విష్ణు కథ- 7.30
స్క్రీన్-4- టు జ్యోతి మై-(హిందీ)-12.50
సార్-7.10
బలగం-తెలుగు-4.20,10.10

దేవి	సార్
నటరాజ్	ఆర్గానిక్ మామ హైబ్రిడ్ అల్లుడు
లలితామహల్	వాల్తేరు వీరయ్య
శ్రీదేవి	మిస్టర్ కింగ్స్
విజయ్	బలగం

రసవత్తరంగా సాగిన కుస్తీ పోటీలు



బొప్పాపూర్‌లో కుస్తీ పడుతున్న మల్లయోధులు

రుద్రూర్: రుద్రూర్ మండలం బొప్పాపూర్‌లో మంగళవారం కుస్తీ పోటీలు నిర్వహించారు. రసవత్తరంగా పోటీలు కొనసాగాయి. తొలి కుస్తీ రూ. 20తో ప్రారంభించి.. ఆఖరు కుస్తీకి రూ.2,001 అందజేశారు. ప్రతి ఏటా హోలీ సందర్భంగా గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో కుస్తీ పోటీలు నిర్వహిస్తున్నట్లు స్థానికులు తెలిపారు. జెడ్పీటీసీ నరోజి గంగారాం, గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ పట్ల సురేష్, తదితరులు పాల్గొన్నారు.

అంబం(ఆర్)లో..

రుద్రూర్ : అంబం(ఆర్)లో కుస్తీ పోటీలు గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. పోటీలకు వివిధ గ్రామాల నుంచి మల్లయోధులు తరలివచ్చారు. కోర్వ భూషణ్, మహేష్, శానం సాయిలు తదితరులు పాల్గొన్నారు.



అంబం గ్రామంలో..

నూతన కార్యవర్గం ఎన్నిక

ఆర్మూర్‌టౌన్: పట్టణంలో మున్నూర్‌కాపు భాజన్న గైని పంత నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పంత అధ్యక్షుడిగా బండ్లపల్లి గంగూలీ, పెద్దమనుషులుగా ద్యాగ నిఖిల్, బండ్లపల్లి రాజు, సడాక్ భాజన్నలు ఎన్నికయ్యారు. అనంతరం నూతనంగా ఎన్నికైన సభ్యులను సంఘం సభ్యులు అభినందించారు.

గ్యాస్ సిలిండర్లతో మహిళల నిరసన

రుద్రూర్: కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ ధరలను తగ్గించాలని మంగళవారం మోస్రా మండలం గోవూర్‌లో మహిళలు డిమాండ్ చేశారు. రోడ్లపై గ్యాస్ సిలిండర్లు పెట్టి చెంచాలతో శబ్దం చేస్తూ పెంచిన వంట గ్యాస్ ధరకు వ్యతిరేకంగా నిరసన చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రూ.400 ఉన్న వంటగ్యాస్ ధరను రూ.1200కు ప్రభుత్వం పెంచిందని, ధరలు తగ్గించే వరకు ప్రతిరోజు పోరాటం చేస్తామని హెచ్చరించారు. సీపీఎం వర్ని ఏరియా కార్యదర్శి నన్నేసాబ్, వార్డు సభ్యురాలు మహిముదా, మహిళలు పాల్గొన్నారు.



గోవూర్‌లో సిలిండర్లతో నిరసన తెలుపుతున్న మహిళలు